# నేరం ఎవరిది....?

రచన :
వుర్లి వెంకటస్వామి నాయుడు.

"ఏమే! సూరీ."

"ఏం బాబు"

"ఏంజేస్తున్నావ్"

"గడ్డి కోసుకుంటున్నాను బాబు"

"దానికేంగాని, నీమాట ఏదితేల్చావు కాదుమరి."

"ఏమ్మాట బాబు" అంటు బెదరు బెదరుగా చూసింది సూరి.



"ఆఁ! గడుసుగుంటవ్. నీకు తెలీదా ఆమాత్రం. అదేదో నానోటంటే అనిపించి ఆనందించాలని చూస్తున్నా" వంటూ సూరిచేయిపట్టుకున్నాడు కామినాయుడు. వళ్ళంత కంపమెత్తింది సూరికి. పరిసరములో ఎవరూ కనిపించటం లేదాయ. పెనుగులాట్టం ప్రయోజనం శూన్యం. అబల! ఏంచేస్తుంది? కామినాయుడు కుడిచేతి మంటను అందుకుంది నోటితో, సూరి కొప్పును పట్టుకు పీకేస్తున్నాడు కామినాయుడు. పట్టినపట్టు విడవలేదు సూరి. రక్తమొచ్చి, ముక్కవచ్చేటట్టుగ కరిచేసి, తుర్రున పారిపోయింది తన పూరింటివైపు, సూరి.

గాబుతీసుక అప్పుడే వస్తూన్నాడు తండ్రి. జరిగిన పరాభవాన్ని, వెక్కివెక్కి ఏడుస్తూ చెప్పింది సూరి. కంటిలో ఎరుపు, చేతిలో కర్ర, చెవ్విరుకుని చుట్ట, చిరిగిపోయిన బనియను, బురదమరకల పొట్టిగోచి—రుద్రమూర్తయి బయలుదేరాడు రామన్న. తన నలభైఏండ్ల జీవితంలో ఎప్పుడూ ఇలాంటి అవమానం ఎరుగడు. పొగరుపోతు? బీదవాళ్ళు అంత అవినీతికి పాల్పడతారనిగామోసు తలంచాడు కామినాయుడు. అందుకే అంత చొరవచేయ కలిగాడు. పాఠంచెప్పాలి. తప్పదు! ఏమైనాసరే, తప్పదు!! నిర్ధారణకు వచ్చేడు. కాని...కాని...సూరి భావిజీవితం? అయోమయం, నిరాధారం, ఆలోచించేడు. మనస్సు మార్చుకోవలసి వచ్చింది. ఐనా కొంతవరకు బుద్ధిచెప్పాలి. అప్పుడే యింటిగడప ఎక్కుతున్నాడు కామినాయుడు. సూటిగా ఎదురించాడు రామన్న. నోటికి వచ్చేటట్లుతిట్టేడు. మళ్ళీ ప్రయత్నిస్తే కబడ్దార్ అంటూ తారాజువ్వమల్లే ఇంటివైపు పట్టాడు రామన్న.

అవూరంతటికి పెద్దరైతు కామినాయుడు. చుట్టుపట్ల గ్రామాల తగాదాలలో తను పెద్దమనిషి. తనమాటకు ఎదురులేదు· తనచేతకు తిరుగులేదు. తనంటే పెద్దభయం రైతులకు. తనొక అభినవ కృష్ణుడనే అహంభావం. కాని ఈనాటికి "పూ" అంటే ఎగిరిపోయే చిన్నరైతువల్ల తీరని అవమానం పొందేడు. ప్రతిక్రియచేయాలి. దెబ్బతింది కాలసర్పం. సమయానికి నిరీక్షిస్తోంది.

*  *  *  *

ధాన్యసేకరణాధికారులు వస్తున్నారని తెలిసింది. ఊరిలో ఆలజడి బయల్దేరింది. పిడికిటగుండెలు పట్టుకు కూచున్నారు రైతులు. చుట్టుపట్ల ఏడుపుమొర్రలు వారికి వినబడుతున్నాయ్. కామినాయుడు కాపాడతాడనే ఆశ వారికిలేదు. వారిబారినుండి తప్పించుకొనేశక్తి తనజేబులో ఉంది. తను కొలవవలసినధాన్యాన్ని రైతులచే కొలిపించుకోగలడు. రైతులకు ఈ విషయం తెలుసు. ఉద్యోగులకు జవాబు చెప్పటమంటే పెద్దపులితో చెలగాటమన్నమాట! F. S. O. లు, T. S. O. లు, M. S. O. లు (మని

నక్కింగ్ ఆఫీసర్సు) వచ్చేరు. ఎర్రటోపీలుకూడ హాజరయ్యాయ్. కొబ్బరికాయలు, బత్తాయిపండ్లు, తాంబూలాలతో సహా ఎదురుగావెళ్ళి స్వాగత మిచ్చేడు కామినాయుడు.

సేకరణప్రారంభించేరు. బస్తాలు నిండిపోతున్నాయ్. జేబులు ఉబికిపోతున్నాయ్. అధికారులతో తనొక అధికారయి తిరుగుతున్నాడు కామినాయుడు. రామన్న ఇంటికి వెళ్లారు; పొలానికి పోయేడు రామన్న. వాళ్లనిచూచి హడలిపోయింది సూరి. అయ్యను పిలవటానికి వెళ్ళింది. అయ్యా వచ్చేవరకు ఆమావాస్యఅగదు. ఇంటిలో చొరబడ్డారు అధికారులు. మూలమూలల శోధించేరు. ఓ గూననిండా ధాన్యమున్నాయ్. గూనబద్దలుచేసారు. ధాన్యాన్ని కొలిపించుకున్నారు. చొంగలు క్రక్కుకుంటు పరుగెత్తుకవచ్చాడు. సర్వశూన్యం. తనకు భూమిలేదని చెప్పాడు. అదంతా వాళ్ల కనవసరం. వాళ్ళవిధి వాళ్ళు నెరవేర్చుకుంటున్నారట. రెండురోజులకైనా బత్తెముంచకుండా దోచుకు పోవటం అన్యాయమని వాదించాడు. ఎర్రటోపీలు ముందుకు వస్తున్నాయ్. కామినాయుడు కళ్లలో సంతృప్తి కనబడుతోంది. పెదవులపై విషపునవ్వు ప్రజ్వరిల్లుతోంది. నిస్పృహతో కూలిపోయాడు రామన్న, వెక్కివెక్కి ఏడుస్తోంది సూరి.

* * * *

కాళరాత్రి. ఎదుటవస్తువు కంటికి కనిపించకుండా ఉన్నది. పిల్లి అడుగులు వేసుకుంటూ బయల్దేరేడు కామినాయుడు. చింతచెట్టు మీదనుండే గుడ్లగూబ రెండు కళ్ళు మాత్రం కనబడుతున్నాయ్, కామినాయుడుకు. గుడ్లగూబ ప్రేమపూతంగా స్వాగతమిస్తోంది, పాడుపక్షి. కాని ఉత్సాహన్ని కలిగించుకున్నాడు. కొంచెం హెచ్చుస్థాయిలో అడుగులు పడుతున్నాయ్. మెల్లగా చేరుకున్నాడు రామన్న గుమ్మంలోకి. అగ్గిపుల్ల వెలిగించాడు ప్రశాంతంగా నిద్రపోతున్నారు. మెల్లగా తట్టేడు. తుళ్ళుపడి లేచాడు రామన్న- "ఎవరునువ్వు." అగ్గిపుల్ల వెలిగించాడు కామినాయుడు. నిర్ఘాంత పోయేడు రామన్న-గోరుచుట్టుమీద రోకటిపోటు- రామన్న రక్తనాళాలన్నీ ఒక్కసారి తిరుగుబాటు చేసాయి. ఉద్రేకములో నోటంటమాట పెగలలేక పోయింది.

"ఈ నాటికైనా నాసంగతి గుర్తించ గలిగేవను కుంటాను" అన్నాడు కామినాయుడు ధీమాగా.

"ఆఁ! గుర్తించాను." పరధ్యాన్నంగా అన్నాడు రామన్న.

"అలాఐతే సూ—రి—ని—"

ఫడేలుమని పడింది తలకాయమీద. వాక్యం పూర్తి కాలేదు. తెల్లవారింది. రామన్న చేతులకు సంకెళ్ళు వచ్చాయ్. ఈడ్చుకపోతున్నారు పోలీసులు. "నేరంచేసింది మాఅయ్యకాదు" అంటూ ఏడ్చుకుంటూ అయ్యావెనుక బడింది సూరి. ప్రత్యక్షముగా కనబడుతోంటే "నేరంచేసింది మాఅయ్య గాద"ంటోంది పిచ్చిపిల్ల.


## జీవానందరసాయనము

ఊరుపిచ్చుకల సత్తుతో ఫలరసములతో మలయాళ పద్ధతిలో తయారుచేయబడినది. స్త్రీ పురుషులకు గలుగు అన్ని వ్యాధులకు ఇది దివ్యౌషధము. రుచికరమైనది. పథ్యములేదు. సర్వకాలములందు యెల్లరు భుజింపదగినది.

జీవానందరసాయనమును పుచ్చుకొనిన జీవనరములలోచేరి వచ్చిన మేహ దుర్నీరు నశించును. స్త్రీ సంభోగముచే నేర్పడిన తెలుపు కాక, గ్రంథి, మేహవ్యాధి, మేహదురద, పిత్తపాండు, క్షయ, కాసలను పోగొట్టును దీనితోసాటి వేరొకటి లేదు. దురభ్యాసమువలన (హస్తప్రయోగాదులచే) గుహ్యావయము దుర్భలమై చిక్కిపోవును. వేడి, బలహీనము, ధాతునష్టము, స్వప్నస్ఖలితము, నరముల బలహీనత, ఆయాసము, దేహభీతి, ఆకలిలేకుండుట, మలబద్ధకం, గుల్మము, అజీర్ణం, నిద్రలేకుండుట, మేహకాక, రక్తముచెడుటచే గల్గు వ్యాధులు, మూలకాక, గుండెదడ, వెన్నునొప్పి, దగ్గు, ఇంద్రియము నీరై మూత్రములో పోవుట, స్త్రీలకడకుచేరినను తలచినను వెంటనే స్ఖలితమైపోవుట సంభోగచింత గలగనే తనకు తెలియకనే ఇంద్రియముపోవుట, కాలు చేతుల బలహీనత, జ్ఞాపకశూన్యము, దృష్టిమాంద్యము, మొదలైన లెక్కలేని వ్యాధులను పోగొట్టి, వీర్యవృద్ధి, ధాతుపుష్టి, రక్తవృద్ధి, భోగశక్తిని అపారముగ గల్గించును. శక్తివిహీనమై దుర్భలమైన గుహ్యేదయమునకు బలమునిచ్చి వృద్ధిచేసి రక్తకండరములను పెంపొందించును. సాటిలేని సంభోగానందమును గల్గించును. స్త్రీలకు గలుగు బుతుదోషము, రక్తము అధికముగ స్రవించుట, సంతానాధిక్యమువలన దేహము కృశించుట, మర్మావయవము కృశించుట, బలహీనము, మర్మస్థానమున దురద, మంట, నొప్పి, వేడిచే తెలుపుకారుట, చర్మ సంబంధమైన మేహవ్యాధులు మొదలైన అనేక వ్యాధులను ఖండించి దేహమునకు, పుష్టి, బలము, కాంతిని కల్గించును. ½ పౌను టిన్ను 1-కి 2-12-0 తపాలాచార్జి 0-12-0

ధనలక్ష్మి అండు కో., సాకారుపేట పోస్టు, మదరాసు.